పెండ్లిచూపులు

శ్రీమతి అద్దంపూడీ అన్నపూర్ణమ్మగారు

సాయింకాలం నాలుగుగంటలనుంచీ రామలక్ష్మికి యేమీతోచడంలేదు. పనివాళ్లమీద కేకలువేయడం, మేడమీదనుంచి కిందికీ, కిందనుంచి మేడమీదకీ ఈవిధముగా తిరగడంతోటే సరిపోతూంది. ఆవిడవెనకనే లిల్లీకూడా తిరుగుతూవుంది

సూర్యనారాయణగారికి కృష్ణమూర్తి ఒక్కడేపిల్లవాడు (ఇంటర్ మీడియెట్) చదువుతున్నాడు. చాలాఅందమైనవాడు ఆపొడుక్కుతగ్గలావూ, కళ్లూ, ముక్కూ తీరుగావుంటాయి మంచితెలుపు గనుక చూసేటందుకు బాగుంటాడు తెలివితేటలకీ, చురుకుతనానికీ చెప్పనక్కరలేదు 17 ఏళ్లవయస్సు

సూర్యనారాయణరావుకు కుక్కఅంటే బహుప్రేమ. కృష్ణమూర్తికికూడ అదేప్రేమ అయితే రామలక్ష్మికి ఆచారంయెక్కువ కాబట్టి కుక్కఅంటే అంతయిష్టంలేదు తండ్రీకొడుకులకోసరం లిల్లీచేసినపనులనన్నీ ఓర్చుకుంటూవుండేది లిల్లీ నలుగురూయెక్కడవుంటే అక్కడవుంటుంది ఎవ్వరైనా గట్టిగా మాట్లాడేరంటే అరుస్తుంది. వాళ్లు కేకలువేయడంమాత్రేనేగాని అది అరవడంమానదు కరిచినంతపనిచేస్తుంది. రామలక్ష్మి ఈలాఅడావిడిచేస్తూంటే యేమోఅని ఆవిడ వెంటనేతిరుగుతూందిలిల్లీ.

వేలూరునుంచి జడ్జీయైన వెంకట్రావుగారూ, ఆయనభార్య జానకమ్మా సాయంత్రం 7 గంటలకు పిల్లవాడినిచూసేటందుకువస్తామని కబురుపంపినారు ఆకబురువచ్చినప్పటినుంచీ "యేమేమిఫలహారాలుచేస్తామా" అని ఆలోచనచేసిచేసి, ఒకమోస్తరుగాతీర్మానించుకుని వంటఆవిడతో చెప్పింది పిండివంటలుచేయవలెనని పెట్టెలోవున్నపాత్రలన్నీతీసివేసింది రామలక్ష్మి ఆపాత్రలన్నీచూసి దాసీది విసుక్కుంటూతోముతూంది వంటమనిషి "పాత్రలను చప్పునియ్యి, పొయ్యికాచుకుంది" అని లోపలనుంచి కేకలేస్తూంది ఇదంతాచూసి కాళ్ళకుమట్టుకుంటూ లిల్లీ మరింతఅరుస్తూంది.

రామలక్ష్మికి చిరాకుయెక్కువయి "ఛీ! ఛో అవతలకి! యేదిఅయితేనూ, నువ్వు ముందుకొచ్చిచస్తావు నీవుపద్రదంయెక్కువఅయింది" అనిచెప్పి దాన్ని ఒక్కదెబ్బవేసి "కుప్పీ కుక్కనికట్టెయ్యి" అని దాసీదానితోటిచెప్పి పైకివెళ్లింది మోటారుచప్పుడువినిపిస్తే వీథివైపుచూసింది రామలక్ష్మి ఆమోటారువచ్చి వీళ్ళగుమ్మంలోఆగింది "ఇదేమి ఇప్పుడేవచ్చేరే" అని మనస్సులోఅనుకుంటూ కొంచెం తెల్లమొఖంవేసి "రండి" అని వాళ్ళనుఆహ్వానిస్తూ మేడదిగుతూంది ఇంతట్లోకే లిల్లీ గబగబాఅరుస్తూ వాళ్ళయెదురుగుండా వచ్చినిలుచుంది. జానకమ్మకి కుక్కనుచూస్తే భయంకాబట్టి భర్తవెనకనే జడుస్తూనిలబడింది

రామలక్ష్మి ముఖంయెర్రచేసుకుంటూ "యేమే కుప్పీ కుక్కనికట్టమంటే కట్టలేదూ, నీకేమైనా చెప్పినమాటలు వినిపిస్తూందా?" అని దాన్నికసురుతూ "యేమీచేయదు, మీరు భయపడకండి" అని ఆవిడతోటిచెప్పి, కుప్పికేసి తేరిపారచూసింది ఆతక్షణం కుప్పివచ్చి లిల్లీని గొలునువేసికట్టింది తరువాత జానకమ్మకు ప్రాణంకుదుటబడింది. అందరూకలిసి మేడమీదికివెళ్లేరు

"ఆసోఫామీదకూర్చోండి" అన్నది జడ్జీగారితో రామలక్ష్మి. జానకమ్మకి తివాసీవేసి కూర్చోమన్నది వారిద్దరూ కూర్చున్నారు.

"సూర్యనారాయణరావుగారెక్కడికెళ్లేరు? ఇప్పుడువస్తారా?" అన్నాడు వెంకట్రామయ్య.

"మీరు యేడుగంటలకువస్తానన్నారే అని, తండ్రీకొడుకూ బీచికివెళ్లేరు" అంది రామలక్ష్మి.

"అవును ఆలాగేవస్తామనిఅనుకున్నాను కొంచెంపెందరాళేవెడితే బాగుంటుంది అంది. కాబట్టి యెప్పుడువస్తేనేమని అయితే నేను కొంచెంబయటికివెళ్లివస్తాను మనకూమనకూ దూరబంధుత్వ ముందికాని, పరిచయంతక్కువ" భార్యకేసిచూసి, "కూచుంటావా నేనువెళ్లివస్తాను?" అన్నాడు వెంకట్రామయ్య.

"వెళ్లిత్వరగారండి" అన్నది జానకమ్మ

జానకమ్మకు 34 యేళ్లువుంటాయి. మంచిఅందకత్తె చారెడేసికళ్లూ, గుండ్రటిముఖం, పెద్దతలకట్టూ, అంతలావుకాక పొడుగూకాక సమానంగావుంది జడ్జీగారిభార్యఅయినప్పుడు నగలకిచెప్పవలెనా, కెంపులు చెక్కినవడ్డాణం, రవ్వలఅడ్డిగ, రవ్వలకమ్మలూ, యెనిమిదిరాళ్ళబేసరీ, చేతికి నాగవత్తూ దానికికూడా రవ్వలుచెక్కినది, కాసులపేరూ, పలకసర్లూ ఇంకా అనేకమైననగలన్నీ వేసుకొని, కరాచీ సరిగెవేసినచీర కట్టుకుంటే భూలోకరంభేఅనుకోవాలి

రామలక్ష్మిచూసిచూసి ఈవిడే ఇంతఅందంగావుంటే పిల్ల ఇంకా యెంతఅందంగావుందో? ఈలాటి కోడలు నాకువస్తే మనబంధువులకందరికీకూడా వన్నెతెస్తుంది ఇన్నాళ్ళనుంచీ నేనుఅనుకున్నందుకు మంచి అందమైనకోడలేవస్తూంది. అయితే, ఇంతకీ వాళ్లుఒప్పుకోవాలికదా, మాట్లాడిద్దాంఅని తనలోఅనుకొని, "మీలాగేఉంటుందా అమ్మాయి?" అన్నది రామలక్ష్మి

ముసిముసినవ్వునవ్వుకుంటూ "ఆ! నాలాగేఉంటుందండి తండ్రిమల్లేవుండదు" అంది జానకి.

"వేలూరిలో ఇల్లుకట్టేరా? తెలియకఅడుగుతున్నాను మరేమీఅనుకోకండేం?" అంది

"బాగుంది ఈలాటివన్నింటికీ తప్పులెట్టుకుంటే ఆడపిల్లలనికన్నవాళ్ళకి సాగుతుందా?" అన్నది జానకమ్మ వీళ్లిలామాట్లాడుకుంటూంటేనే, సూర్యనారాయణ, ఆయనకొడుకు కృష్ణమూర్తీవచ్చేరు.

"ఎంతసేపైందేవీరువచ్చి?" అన్నాడు సూర్యనారాయణ.

"అప్పుడేవచ్చేరు ఆయన పనివుంది, ఇప్పుడేవస్తానని చెప్పి బయటికివెళ్లేరు వచ్చేవేళకూడాఅయిందేమో?" అంది రామలక్ష్మి భర్తతోటి వీరు ఈలామాట్లాడ్డంముగియకుండగానే వెంకట్రామయ్యవచ్చేడు.

"ఓ బావగారూ! రండి, నేను ఇంట్లోలేనందుకు క్షమించాలి" అనిచెప్పి ఆయనకూడా సోఫామీద కూర్చుని యోగక్షేమాలన్నీ విచారించుకోవడం మొదలుపెట్టేరు ఇద్దరూను

గంట యెనిమిదిన్నరఅయినది భోజనాలవేళయిందని వంటఆవిడ "భోజనాలకురావచ్చును" అని చెప్పి, పచ్చళ్లూ, కూరలూ, ఫలహారాలూ లెక్కలేనన్ని ఆకునిండుగా వడ్డనచేసింది. వడ్డనఅవుతూండగానే అందరూవచ్చి భోజనానికికూర్చున్నారు సంతోషంగా భోజనాలుఅవుతున్నాయి. ఆమధ్యమధ్యలో, "మొహమాటంపడకండి" అని, సూర్యనారాయణ చెప్పతూవున్నాడు. అందరూభోజనంచేసి, ఆతరవాత మేడమీదికివెళ్ళేరు.

అంతకుముందే తివాసీలుపరిచివున్నాయి కాబట్టి, దానిమీదకూర్చొని తాంబూలాలువేసుకుంటూ వున్నారు కృష్ణుడు బత్తాయిపండ్లుతెచ్చి యెదురుగాపెట్టి, "అంతలోపల తాంబూలంవేసుకొన్నారా?" అన్నాడు.

"ఇప్పుడెందుకండీపళ్లు, ఫలహారాలకే ఇంకోకడుపు యెరువుతెచ్చుకోవాలి, పళ్లుకూడా యెక్కడ పడుతాయి?" అన్నాడు వెంకట్రామయ్య.

"ఇప్పుడవసరంలేదులెండి, కొంచెంసేపుతాళి మరీతిందాం" అని పళ్లన్నీవొలుస్తున్నాడు సూర్యనారాయణ.

ఎప్పుడూ పళ్లుతెచ్చేముందేవచ్చి, మూతినాకుకుంటూ ఇటూఅటూతిరగడం లిల్లీకి అలవాటు. పళ్ళన్నీ వొలిచేసేరు. "బావగారూ! కొంచెం నోట్లోవేసుకోండి" అనిచెప్పి, "ఇంకారాలేదే లిల్లీ, యెక్కడికివెళ్లిం దీవేళ? పక్కఇంటిరాముడు తీసుకెళ్లేడా?" అన్నాడు సూర్యనారాయణ.

"ఎక్కడకూవెళ్ళలేదు వీరంతావచ్చినప్పుడుఅరిస్తే, దాసీదాన్ని కట్టెయ్యమన్నాను కిందవుంది" అన్నది రామలక్ష్మి

"దానికి అరవడంఅలవాటేకదా, కొంచెంసేపుఅరిచి అదేవూరుకుంటుంది దాన్నికట్టెయ్యడమెందుకూ, మంచిపనిచేసేవు కాని, విప్పమను పండుతింటుంది" అన్నాడు

"ఏమండీ మీకుక్క పళ్లుకూడాతింటుందా! మనఇంట్లోపెంచుతూన్నందుకు మనతిళ్లేఅలవాటుచేసేరా వీధిలోకివెళ్లి, ఆలాటివేమీతినదా? అయితే మంచికుక్కే, బాగానేపెంచుతున్నారు" అన్నాడు వెంకట్రామయ్య

"ఏమిటోనండి, దానిబుద్ధి అదియెక్కడమాన్తుందీ మీరు పద్యంచదవలేదా? ఎప్పుడైనా కాకులు తెచ్చిపడేసిన యెముకముక్క దొరికితే కొరుకుతూఉంటుంది. మేమెప్పుడూ దానికని ప్రత్యేకంగాపెట్టించ లేదు" అనిచెప్పి లిల్లీని పక్కనకూర్చోపెట్టుకొని, తొనలువలిచిపెట్టేడు సూర్యనారాయణ

అదితింటూంటే "బాగాన్నేతింటూందండీ" అని దానికేసేచూస్తూ, ఆయనా పళ్లుతింటున్నాడు.

అందరూ పళ్లుతిన్నతరువాత, తిరిగీ ఇంకొకమాటు తాంబూలంవేసుకొని, "ఇంక మేమువెడతామండీ ఇప్పటికే చాలాప్రొద్దుపోయింది" అని చేతినున్నగడియారంచూసుకున్నాడు "గంట పదైంది. ఇంక ఆలస్యం చేయకూడదు బయలుదేరాలి" అన్నాడు వెంకట్రామయ్య.

"రేపువెళ్లవచ్చునులెండి. ఇప్పుడేమిఅవసరం ఇంతరాత్రిఅయినతరువాత అదిగో ఆయెదురుగావున్నగది మీకు సౌఖ్యంగావుంటుంది ఈరాత్రివుండి తెల్లవారుజామునలేచి వెళ్ళవచ్చును. పదిగంటలయినతరువాత వెళ్ళడంఅంటే బాగాలేదు నామాటవినివుండండి, మీకు సౌఖ్యంలేకపోతే వెళ్ళవచ్చును రండి గదిచూతురు గాని" అని వెంకట్రామయ్యనుతీసికువెళ్లి చూపించేడు సూర్యనారాయణ

ఆగది పెద్దదిగానూ, చాలావిశాలంగానూ, అందంగానూ రెండుమంచాలూ, ఒకమేజా, అద్దం ఇటు వంటివన్నీ, ఇంకా పలువిధములైన కంజాయింపులన్నీవున్నందువల్ల, చూసేటందుకు సోకుగావున్నది. ఆగది ముందుతట్టు పెద్దడాబాకూడవున్నది. అక్కడ కాళ్లుచేతులుకడుగుకునేందుకు గంగాళంనిండుగా నీళ్లుకూడా పెట్టివున్నది మంచిగాలికూడావేసును. కాబట్టి వుందామని నిశ్చయంచేసుకున్నాడు భార్యనిపిలిచి, "వుం దామా తెల్లవారివెళ్ళవచ్చును" అన్నాడు.

"సరి, మీఇష్టంయేలాగో ఆలాగే. నన్నడిగేదేమిటీ?" అని అంది జానకమ్మ. ఇద్దరూకూడా వుండి వెళ్ళవలెనని తీర్మానించుకున్నారు

ఎవరిపడకలు వారువేసుకొని, ప్రొద్దుఅయినదికదాఅని పడుకున్నారు

వాళ్ళకు పుర్మాయించినగదిలో జానకమ్మ పడుక్కున్నది అక్కడనే డాబామీద వెంకట్రామయ్య మంచంవేసుకొని పడుక్కున్నాడు అందరికీ నిద్రలు పట్టీపట్టకుండవున్నారు. జానకమ్మ ఇంకా నిద్రపోలేదు. లేచి గంగాళంనీళ్ళదగ్గరకువెళ్ళి, కొంచెంసేపు కూర్చొనివచ్చి పడుక్కున్నది.

పదినిమిషములుఅయినతరువాత గభీలుమని వులిక్కిపడిలేచి క్రిందపడేటట్టువెళ్ళి, గంగాళందగ్గర చూసింది. ఘోసినళోడనే? ఆవచ్చేదుఃఖాన్నీ, కోపాన్నీఆపుకుంటూ, వెంకట్రామయ్య పడుక్కున్నచోటి

కెళ్ళి, "దన్నా, నన్నా, అబ అ బ మానం తేయదానికి వుందమన్నాదు నేను ఇంక ఇక్కదవుందను. ఎల్లిపోదాం, యెల్లిపోదాం నన్నా, డన్నా" అంటూ చిన్నపిల్లలూ, అవ్వలూ మాట్లాడేటట్టు దద్దుబిద్దులాడుతూ యేడుస్తూంది

అదిచూచి వెంకట్రామయ్య అదరిపడిలేచి, "యేమి, యేమి, యేం చేసేరు? పోదాంలే తెల్లవారనీ. అలా కేకలు వేస్తావేమీ, చెప్పు కేకలు వేయక, అందరూ లేస్తారు" అంటూ లేచికూర్చున్నాడు ఈవిడ ఇలా యేడుస్తూంటే సూర్యనారాయణ లేచి, "యేమిసార్, యెందుక అలాంటారు ఆమె వంట్లో బాగాలేదా? లేక భయపడ్డారా?" అనిఅడుగుతూ, రామలక్ష్మినిలేపి "నువ్వెళ్ళికనుక్కో యేమిటోనూ" అన్నాడు.

రామలక్ష్మి లేచి దీపంతీసుకొనివెళ్ళిచూస్తే, తలమీద చేతులుపెట్టుకొని యేడుస్తూంది అదిచూచి, "యేమండీ, యెందుకూ వంట్లోయేమీ?" అని దగ్గరకువెళ్ళింది

"నువ్వదాకు దాకు దావద్దు పో పో దువ్వ అదగక్కద దేదు" అని మొఖానికి చేతులుఅడ్డంపెట్టుకుని, మరింత కేకలువేస్తూయేడుస్తూంది.

ఈకేకలూ, యేడుపూవిని ఘుర్రుఘుర్రుమనిఅరుస్తూ లిల్లీవచ్చి రామలక్ష్మిపక్కన నించుంది. లిల్లీని చూస్తే సగంపళ్లువూడిపోయిన పళ్ళకట్లురెండు నోటిలోకరుచుకొని, ఘుర్రుఘుర్రుఅంటూనించుంది రామలక్ష్మికి యేమీతోచక నిర్ఘాంతపోయి జానకమ్మముఖంకేసీ, లిల్లీముఖంకేసీచూస్తూ నిలబడింది. అక్కడ వున్నవాళ్ళందరూకూడా ఆవిధంగానే చూస్తున్నారు

జానకమ్మకి దుఃఖం మరింతయెక్కువయింది వీళ్ళవల్ల తప్పులేదని తెలిస్తేకూడా, సిగ్గుపడి తక్షణం మోటారెక్కి, ఆరాత్రికి, రాత్రిబయలుదేరి ఇద్దరూకూడా వెళ్ళిపోయినారు.

బాష్పములు

దామెర పెదవెంకయ్యగారు

పవిమలభావములు నీదుహృదయసీమ
బ్రాకులాడెడినో కావ్యరచనసేయ
బోడముతహాతహ నిక్కెడనెడఁగదల్చి
రాల్చుచున్నావు బాష్పపరంపరలను
వలపుకబ్బముసెప్పు పుష్పకవి! నేడు.
చంద్రకాంతశిలావేదిపై తమిట్లు
భావరసముగ్రహించి బాష్పములునింప
బూర్ణిమాచంద్రికాకావ్యమునురచించు
సరసశృంగారకవివతంసమవు చంద్ర!
మేలిగొనములు పాంథులు మెచ్చరేమొ!
మౌక్తికములయి రాజన్యమకుటపాళి
వరలునివియేవిలాసినీబాష్పతతులో
వార్ధిగార్భాన దివినుండి పడియెనాడు

అరయ మనకెల్లఁ బూజనీయమ్ముకాదె?
కరగిజారెడువాల్గంటికంటినీరు.
నాడుమనసారఁ బ్రవిమలాంధ్రముఁగవులు
మంచుముత్యాల క్రోవల మాడ్కినించి
విడిచిపుచ్చినకృతి బాష్పబిందుతతులు
మనకు నానాటి కంఠభూషణములగుచు
నమరినవి నేటికిని దడియారకుండ
కబ్బపుజగానఁ దోలుత్తల్ఁ గన్నుఁదెఱ
పొడముతహాతహానేనిందు విడిచిపుచ్చు
"బాష్పములు"ముత్తియంపుచిప్పలనుబడునో
పూలనొదుగునో పాషాణములనుదొరలి.
పోవునో యెట్టికంఠవిభూషలగునో!
ఎవడెఱుంగును? మనదేశ మెంతలేదు!!!